కాంగ్రెస్ హామీలను అమలుచేయాలి

అంగన్‌వాడీల కలెక్టరేట్ వద్ద ఆందోళన

కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

గద్వాల, మార్చి 18 : ఎన్నికల్లో అంగన్‌వాడీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రూ.18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండురోజులు పాటు వంటావార్పు పేరుతో మహాధర్నా నిర్వహించాలని పిలుపులో భాగంగా మంగళవారం పాతకలెక్టరేట్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏమేలమ్మ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మెలు, పోరాటాలు చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ స్పందించి మేము అధికారంలోకి వస్తే కనీస వేతనం రూ.18వేలు అమలుచేస్తామని చెప్పారని, అలాగే టీచర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రతిటీచర్‌కు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష అమలుతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ఇంతవరకు అమలుచేయడం లేదన్నారు. అనంతరం కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు.

లో వోల్టేజీని అధిగమిస్తాం : ఎస్ఈ రాజశేఖర్

వనపర్తి, మార్చి 18 : ఎండలు పెరుగుతున్న క్రమంలో జిల్లాలో కరెంటు లోవోల్టేజీ సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని విద్యుత్ ఎస్ఈవో రాజశేఖర్ వెల్లడించారు. జిల్లాలోని పలుచోట్ల పంటలు ఎండుతున్న క్రమంలో మంగళవారం ఎస్ఈ 'నమస్తే తెలంగాణ'తో పలు విషయాలు వెల్లడించారు. లోవో ల్టేజీనివారణ కోసం గుమ్మడం, వెల టూరు, రాజాపేట, మానా జూటల్లోని 33కేవీఏ సబ్‌స్టే షన్లలో అదనంగా 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇంకాను చిన్న మందడి, శ్రీరంగా పూరం, సూగూరు, కడుకుంట్ల, కంచిరావుపల్లి సబ్‌స్టే షన్లలో మరో 5అదనంగా ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

చేనేత కళాకారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల టౌన్, మార్చి18 : 2025 సంవత్సరానికి గాను కొండాలక్ష్మణ్ బాపూజి పేరు మీద ప్రభుత్వం చేనేత కళాకారులకు ఇచ్చే అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవార్డు కింద రూ.25 వేలు నగదు పురస్కారం, ప్రశంసాపత్రం, మెమోంటో ఇవ్వడం జరుగుతుందన్నారు. పోచంపల్లిఇక్కత్, గద్వాల చీరలు, నారాయణపేట చీరలు, జనరల్ వైరటీస్ వంటి చేనేతరకాలలో నైపుణ్యం కలిగిఉండాలన్నారు. వీవింగ్ కేటగిరిలో అత్యంత నైపుణ్యం ఉండి డిసెంబ్ 2024నా టికి 30ఏండ్లు ఉండి 10ఏండ్ల అనుభవం ఉండాలన్నారు. అర్హులైన చేనేత కార్మికులు ఏప్రిల్ 15తేదీవరకు చేనేతజౌళిశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. పూర్తివివరాలకు 957373 00560 సంప్రదించాలన్నారు.

ఎస్సీ,ఎస్టీ కేసునమోదు చేయాలి

అమరచింత, మార్చి 18 : ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని మంగళవారం సాయంత్రం పురపాలిక కార్యాలయానికి మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్, సీపీఎం మండల కార్యదర్శి గోపి తనను కులం పేరుతో దూషించినందుకు ఎస్సీ, ఎస్టీ కేసున మోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ రవిబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీపీఎం నేత రాజు ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోగా అనుమతి కోసం వచ్చిన వారు తమను కమిషనర్, మేనేజర్ యాసుబ్, వార్డు ఆఫీసర్ మునిస్వామి కులంపేరుతో దూషించారని సీపీఎం నాయకులు రాజుతో పాటు, తోడుగా వెళ్లిన తనను మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ అని కనీస గౌవరం ఇవ్వకుండా అకారణంగా దూషించాడని కమిషనర్ రవిబాబుపై సీపీఎం నాయకులు గోపి వేరువేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ విషయంపై ఎస్సై సురేశ్‌ను వివరణ కోరగా.. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేశారని, ఉన్నతాధికారులకు నివేదించి విచారణ అనంతరం కేసు చేస్తామన్నారు.

అలంపూర్ ఆలయ అర్చకుడిపై చర్యలు?

- విధుల్లోంచి తప్పించినట్లు సోషల్ మీడియాలో వైరల్
- తమకు ఉత్తర్వులు అందలేదంటున్న ఆలయ అధికారులు

అలంపూర్, మార్చి 18 : అలం పుల్‌లోని ఐదో శక్తి పీఠమైన జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ అర్చకుడు ఆనం డ్ధర్మపై రాష్ట్ర దేవాదాయ శాఖ శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు మంగళవారం సోషల్ మీడి యాలో వైర ల్ మారింది. కొంత కాలంగా ఆలయ ఈవో పురేందర్‌కుమార్, అర్చకుడు ఆనం డ్ధర్మపై వస్తున్న ఆరోపణలపై విచారణ అనంతరం తాజాగా ప్రభుత్వానికి అందిన నివేదిక ఆధారంగా అర్చకుడిని విధుల్లో నుంచి తప్పించినట్లు సమాచారం. వ్యక్తులపై వస్తున్న ఆరోప ణల కారణంగా క్షేత్రం ప్రతిష్ట దెబ్బతినకుండా, అప్రతిష్ట పాలు కాకుండదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలి సింది. ఈ విషయమై జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఈవోను వివరణ కోరగా దేవాదాయ శాఖ నుంచి ఎటువంటి ఉత్తర్వులు రాలేదని తెలిపారు. ఆనంద్‌శర్మను వివరణ కోరగా తాను వ్యక్తిగత సెల వులో ఉన్నట్లు, ఎలాంటి ఉత్తర్వులు అందలేదని చెప్పుకొచ్చారు.

పట్టపగలే ఆలయంలో చోరీకి యత్నం

- పోలీసులకు అప్పగించిన స్థానికులు ..పరారైన దొంగ

అమరచింత, మార్చి 18 : దొంగతనానికి పాల్పడ్డాడని స్థానికులు పట్టు కొని పోలీసులకు అప్పగిస్తే వారి అదుపులోంచి దొంగ తప్పించుకున్న సంఘటన వనపర్తి జిల్లాలో చోటు చేసుకున్నది. వివరాలిలా.. అమరచింత పట్టణంలోని బీసీ కాల నీలో ఉన్న లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ తాళాన్ని మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి పగులగొ డుతుండగా.. శబ్దం రావడంతో స్థానికులు అక్కడకు చేరు కొని అతడిని పట్టుకున్నారు. అనంతరం అతడిని స్థానిక పోలీస్టేష్ వద్దకు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. తర్వాత అతడిని స్టేషన్‌లోని ఒక రూంలో ఉంచారు. తర్వాత పోలీసులు పనిలో నిమగ్నమై ఉండగా.. సందు దొరకడంతో పోలీసుల కళ్లుగప్పి దొంగ అక్కడి నుంచి పరారైట్లు తెలిసింది. ఈ విషయమై ఎస్సై సురేశ్‌ను వివరణ కోరగా.. సిబ్బందితో దొంగ గురించి ఆరా తీశారు. అతడిని రూంలో ఉంచితే తప్పించుకొని వెళ్లినట్లు ఎస్సైకి వారు వివరించారు. కాగా జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన పురుషోత్తం అనే వ్యక్తిగా.. పట్టణంలోని శ్రీకృష్ణనగర్ కాలనీకి చెందిన కుటుంబానికి అల్లుడిగా స్థానికులు తెలిపారు. మద్యానికి బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెఇపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినవి

నేను కురుసు లక్ష్మమ్మ భర్త కురుసు రాములు, వయస్సు : 48 సంవత్సరాలు, వృత్తి : గృహిణి, నివాసం ఇం.నెం.7-104, కురువ గేరి మరికల్, మండలం మరికల్, జిల్లా నారాయణపేట మరికల్ చౌరస్తాలో మా బైక్‌లో పెట్టినటువంటి డాక్యుమెంట్ నం.5664/2010 గల 0.20 గుంటల ఒరిజినల్ డాక్యుమెంట్ పేపర్లు పోయాయి. కవర్‌తో పాటు పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే దిగువన తెలిపిన చిరునామాలో ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.
సెల్:8106331608

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా వివారంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

తెలంగాణలో రాక్షస పాలన

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

అయిజ, మార్చి 18 : పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని సర్కారును నడపలేరని బీఆర్ఎస్‌వీజిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. ప్రతిప క్షాలతోపాటు ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, యువత కాంగ్రెస్‌సర్కారుపై పోరాటం ఉధృతం చేస్తుండగా, పోలీసులతో అణచివేయాలని చూస్తుందన్నారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకై చలో అసెంబ్లీ ముట్టడికి పిలునివ్వడంతో అసెంబ్లీకి వెళ్తారనే ముందస్తు సమాచారం మేరకు.. ఎమ్మెల్సీ శ్రీనివాసరావు ఆదేశాలతో పోలీసులు బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య, పట్టణ మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, రాజులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టే షకు తరలించారు. ఈ సందర్భంగా కుర్వ పల్లయ్య మాట్లాడుతూ.. సీఎం రేవంత్ పరిపాలన చేతగాక ఆగమాగం అవుతున్నాడని పేర్కొన్నారు. అడుగ డుగునా అరెస్టులతో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ ఎందుకు నెర వే్చడం లేదని దుయ్య బ్బూరు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ల పోస్టులను భర్తీచేసి తామే భర్తీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పి దగా చేశారని, కళాశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వ లేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశ నిర్దేశకత్వంలో ప్రయాణిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో భవి ష్య త్తులో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యం లో విద్యార్థులు, నిరు ద్యో గు లపక్షాన కాంగ్రెస్‌సర్కారు ఇ చ్చిన హామీలను నెరవేర్చేవరకు పోరాటం చేస్తామన్నారు.

కొత్తకోటలో బీఆర్ఎస్ యువజన నాయకులను అరెస్టుచేసిన పోలీసులు

రాజకీయ దురుద్ధేశంతోనే సస్పెండ్

- బీఆర్ఎస్‌వీ జిల్లా యువజన విభాగం నాయకుడు శ్రీనివాస్‌జీ

కొత్తకోట, మార్చి 18 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రాక్షసపాలన నడుస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం నాయకుడు శ్రీనివాస్‌జీ అన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని రాజ కీయ దురుద్ధేశంతోనే అక్రమంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ దీ్వర్‌రెడ్డి సస్పెండ్‌కు నిరసనగా రాష్ట్ర యువజన విభాగం అసెంబ్లీ ముట్టడికి పిలు పుచ్చిన కార ణంగా మంగ ళూరం ఉదయం కొత్తకోట పోలీసులు యువజన నాయకులను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టుఅయిన వారిలో శ్రీనివాస్‌జీ, పసు పు నెహ్రూ, రవికుమార్, దాసరి విజయ్, చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

అమరచింత, మార్చి 18 : శాసనసభలో ప్రజాసమస్యలను ప్రస్తావిస్తుంటే అసెంబ్లీ స్పీకర్‌ను దూషించరని అకారణంగా మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ఎత్తి వేయాలని బీఆర్ఎస్‌వీ వనపర్తి జిల్లా నాయకులు తోకలిరమేశ్, లెనిన్, బీఆర్ఎస్వీ మక్తల్ నియోజకవర్గ నాయకులు రియా జ్‌లీ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను శాసనసభలో ఎండ కట్టే వారిని అణిచివేసేందుకు కుట్ర పూరిత చర్యలకు పూనుకుం టుందని, అందులో భాగంగానే మాజీ మంత్రి జగ దీ్వర్‌రెడ్డిని శాసనసభ నుంచి బయటకు పంపించారని వారు ఆరోపించారు. తక్షణమే సస్పెన్షన్ ఎత్తి వేయాలని మంగళవారం బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో అసెంబ్లీముట్టడికి పిలు పుఇవ్వడంతో ఆత్మకూర్, అమరచింత నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన బీఆర్ఎస్‌వీ నాయకులను పోలీసులు ఎకడికక్కడ ముందస్తుగా అరెస్టుచేసి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మండల అధ్యక్షుడు షాలీంపాషా, అహ్మద్, దర్వేశ్ తదితరులు ఉన్నారు.

అమరచింత పోలీసులు అరెస్టు చేసిన బీఆర్ఎస్‌వీ నాయకులు

అయిజ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య, నాయకులు

నేడు వీరనాగు శతకం పుస్తకావిష్కరణ

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న నిరంజన్‌రెడ్డి

గోపా ూటల, మార్చి 18 : మండలంలోని బుద్దారం గ్రామంలో నెల పొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో, గ్రామానికి చెందిన సిటీ కళాశాల విద్యార్థి చిక్కొండ్ర రవి రచించిన వీరనాగు శతకం పుస్తకావిష్కరణ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక దామోదర్ డ్డి మెమోరియల్ స్కూల్ ఆవరణలో నిర్వ హిస్తున్నట్లు రామ్మూర్తి, భరద్వాజ, అమర్‌నాథ్ లు మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, విశిష్ట అతిథిగా సుప్రసిద్ధి కవి, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్నతో తదితర ప్రముఖులు పాల్గొంటారన్నారు.

సీపీఐ వారోత్సవాలను జయప్రదం చేయాలి

అమరచింత, మార్చి 18 : సీపీఐ పందెండ్ల వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగసభను అన్నివర్గాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం జెండాకట్ట వద్ద పందెండ్ల వారోత్సవాల బహిరంగసభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, రవీందర్, కుతూబ్ తదితరులు ఉన్నారు.

108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గట్టు, మార్చి 18 : 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర క్వాలిటీ ఆడిటర్ కిషోర్ కోరారు. అంబులెన్స్‌ను ఆయన 108 డిస్టిక్ కోఆర్డినేటర్ రత్నమయ్య, ఎంఈవో రమేశ్‌తో కలిసి అంబులెన్స్‌ను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరి శీలించారు. ఆక్సిజన్, మెడికల్ ఎక్వి ప్‌మెంట్, మందులను పరి శీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వృద్ధులపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి

గద్వాల అర్బన్, మార్చి 18 : అనా థులైన వృద్ధులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన చెను గోనిపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు.. చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన కుర్వరాముడు, సోమేశ్వరి ఇద్దరు భార్య భర్తలు వీరికి సంబంధించిన బంధువులు ఎవరు లేరు. వీరికి వయో వృద్ధాప్యం కారణంగా గుడ్డి, చెవిటి ఇబ్బందితో పడుతూ గ్రామ సమీపంలో అంగన్‌వాడీ భవనంలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి గుడ్డి, చెవిటి ఉండడంతో గ్రామంలోని కొంతమంది వ్యక్తులు వారి పరిస్థితిని గమనించి ఆహారం వారి దగ్గరకే తీసు క్వెవారు. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వారిపై తీవ్రస్థాయిలో దాడిచేసి గాయపర్చారు. కనీసం వయో వృద్ధులు అని కనికరం లేకుండా రాక్షసులుగా వారిపై దాడి చేయడంపై స్థానికులు విచారం వ్యక్తం చేశారు. దాడిలో గాయపడిన వారిని ప్రభుత్వ దవా ఖానకు తరలించి చికిత్స అందించారు. అందులో కుర్వరాముడు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా, దాడి జరి గిన ఘటనపై ఫిర్యాదు రావడంతో ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వడ్డేపల్లి, మార్చి 18 : శాంతినగర్‌లోని ఫైవ్‌స్టార్ ఫైనాన్స్ కంపెనీలో లోన్ తీసుకున్న లోను డబ్బులు చెల్లించే విషయంలో జరిగిన విషయంలో క్యాతూరుకు చెందిన నరసింహ గత నెల 25వ తేదీ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటి ంచుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. ఒంటిపై గాయాలతో కర్నూలు దవ ఖానలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం పోస్టుమార్టం పూర్తయిన తరువాత సొంత గ్రామంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

20న ఉద్యోగ మేళా

వనపర్తి టౌన్, మార్చి 18 : ఈ నెల 20న నాలుగు ప్రైవేట్ కంపెనీలతో 400 ఉద్యోగాల ఖాళీల భర్తీకి జాబ్‌మేళా నిర్వ హిస్తామని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహ్మద్ జానీపాషా ఓ ప్రకటనలో తెలిపారు. 20న ఉ దయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఆ యన చెప్పారు. అర్హులైన అభ్యర్థులు ఎస్ఎస్సీ, ఇంటర్, డి గ్రీ అర్హత కలిగి 18-35 సంవత్సరాలు ఉండాలని , ఆదార్‌కార్డు, బయోడేటా ఫారంతో జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు. వివిధపోస్టులకు రూ.9వేలనుంచి రూ. 25వేల వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9948568830, 9959635813 సంప్రదించాలన్నారు.

ఉపాధిహామీ పనులు వారంలో పూర్తి చేయాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 18 : జిల్లాలో ఉపా ధిహామీ పథకం కింద చేపట్టిన పనులు వారం రోజుల్లో పూర్తిచే యాలని కలెక్టర్ సంతోష్ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగ ళూరం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనుల పురోగతిపై మండలాల వారీగా ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపా ధిహామీ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించేలా అధికారులు చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. మండలాల వారిగా పూర్తైనా పనుల జాబితా ఎఫ్‌టీవో జనరేషన్, పెండింగ్‌లో ఉన్నవి, పురోగతిలో ఉన్న పనులు నిర్దేశిత సమయంలో ఎంబీ రికార్డింగ్, ఎఫ్‌టీవో జన రే్షన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిపనిలో మెటీరియల్, కూలీలు, మిషన్ విని యోగం వివరాలు స్పష్టంగా ఉండాలని, రోజువారీ పనుల నివేదికను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. అసమీక్షలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పంచాయతీ రాజ్ ఈఈ దామోదర్‌రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

సకాలంలో ఏకరూపదుస్తులు కార్యాచరణ ప్రారంభించాలి

పెద్దగూడెం తండాలో ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 18 : వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సకాలంలో ఏక రూప దుస్తులు అందించే విధంగా ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారం భించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఏకరూప దుస్తుల విషయంలో మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో విద్యాశాఖ, గ్రామీణా భివృద్ధి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల్లో చదువుకుంటున్న 40వేల పైచిలుకు విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి జత ఏకరూప దుస్తులు అందించే విధంగా చ ర్య లు సూచించారు. సమావేశంలో అదనపుకలెక్టర్ యాదయ్య, డీఈవో ఘని, పీడీ ఉమా డేవి, డీపీఎం అరుణ పాల్గొన్నారు.

పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లాలో యాసంగి పంటలు ఎండి పోకుండా ఉండేం దుకు రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా అన్నిరకాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగ ళూరం కలెక్టర్ మండలంలోని పెద్దగూ డు తాండ పరిధిలో ఇటీవల ఎండిపో యి పంటలను ఆయన పరి శీలించారు. ఎన్నిఎకరాల్లో పంటలు ఎండిపో యాయని జిల్లా వ్యవసాయ అధికారిని ఆరాతీయ గా, 36మంది రైతులకు చెందిన 45ఎకరాల వరకు పంట ఎండిపో యినట్లు చెప్పారు. రైతులు మాట్లాడుతూ తామంతా బోరు బావుల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని విద్యుత్ సర ఫాలో సమస్యలతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుందని, ఆదుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగిలో పంటలు ఎండిపోకుండా బోరు బావుల ద్వారా నీరు అందించేం దుకు సరిపడా విద్యుత్ అందించాలని ఆదేశించారు.

పనులను పరిశీలించిన కలెక్టర్..

వనపర్తి మండలంలోని తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న ఉపా ధిహామీ పనులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి కలెక్టర్ పరి శీలించారు. కూలీలతో ఏ పనులు చేయిస్తున్నారని కలెక్టర్ ఆరా తీయగా , నీటిగుంతలు తీయించే ప నులు చేయిస్తున్నట్లు డీఆర్డీవో బదులిచ్చారు. సమావేశంలో డీఆర్‌డీవో ఉమా డేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, సూపరిం టెండెంట్ ఇంజినీర్ రాజ శేఖర్ ఉన్నారు.

మధుమేహ టీబీ స్క్రీనింగ్ సద్వినియోగం చేసుకోవాలి

పాన్‌గల్, మార్చి 18 : జిల్లాలో వైద్యా రోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. జిల్లా వైద్యా రోగ్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని మాందా పుల్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్, వైద్యాధికారులు శ్రీనివాసులు, సాయినా ఖేడ్డి, రామ చంద్ర తదితరులు ఉన్నారు.

సమస్యల పోరాటంలో జర్నలిస్టులపాత్ర కీలకం

వనపర్తి టౌన్, మార్చి 18 : సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులది కీలకపాత్ర అని, అటువంటి జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ కలిగి ఉండాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. మంగ ళూరం టీయూడ బ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్‌హాల్లో మెడి కోవర్ హాస్పిటల్స్ హైటెక్‌సిటి వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్యపరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అధ్య క్షతన జరుగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వైద్యప రీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి సీతారాం, టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, వైద్య ఆరోగ్యశాఖ ధికారి శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్టు బాల స్వామి పాల్గొన్నారు.

నీలహళ్లి బ్రిడ్జిపనులు పూర్తి చేయాలి

ధరూరు, మార్చి 18 : నీల హళ్లి బ్రిడ్జి పనులు నత్త నడకన సాగుతున్నాయని నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్‌కుమార్ అన్నారు. మంగ ళూరం మండలంలోని నీలహళ్లి వాగు బ్రిడ్జిని ఆయన తన అనుచరులతో కలిసి సందర్శించారు. గత కొన్ని నెలలుగా బ్రిడ్జి నిర్మాణంపై సోషల్‌మీడి యాలో పోస్ట్‌లు పెడుతున్న, ప్రభుత్వా ధికారులు, పాలకులు ఎందుకు స్పందిం చడం లేదన్నారు. మూడేండ్ల క్రితం ప్రారంభమైన పనులు బీఆర్ఎస్ హయాంలో వర్షాలు తగ్గినప్పుడల్లా పనుల్లో పురోగతి చూపించిందన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడా ధికాలం తట్టెడు సిమెంట్ కూడా కలిపి చల్లిన పాపం లేదన్నారు. అభివృద్ధి కోసమే పరితపించే ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఎందుకు పట్టిం చుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో